# GDC SERILINGAMPALLY, R.R. DISTRICT

# MANA OORU MANA CHARITRA

# PROJECT WORK

# ON

# PASHAMYLARAM VILLAGE, PATANCHERU MANDAL, SANGAREDDY-DIST.

**By**

**B.A. Final Year Students 2022-23**

**GDC SERILINGAMPALLY, R.R. DISTRICT**

**MANA OORU MANA CHARITRA**

**PROJECT WORK**

**STUDENTS NAME:**

**K.SRIKANTH**

**M.SRIDHAR**

**M.RAMESH**

**D.SHARANAMMA**

**K.VAMSHI**

**M.PRAKASH**

**SUPERVISOR:**

**Dr.Ch.Bikshapathi**

**Assoc.Professor of Political Science**

**File No.CCE-AC/GEN/5/2022-ACADEMIC CELL**

**PROCEEDINGS OF THE COMMISSIONER OF COLLEGIATE EDUCATION, TELANGANA: HYDERABAD**

**Present: Sri. Navin Mittal, I.A.S.**

Sub: Collegiate Education- Introduction of *Mana Ooru-Mana Charithra* (Our Village-Our History) as a topic for Project work in final semester of UG programs in Arts, Humanities, Languages, and Commerce in Government Degree Colleges- Certain Instructions and Guidelines- Issued.

Ref: Letter dated 06.06.2022 from Chairperson, Telangana Sahitya Akademi, Hyderabad

Vide reference read above, the Chairperson, the Telangana Sahitya Akademi has stated that the Akademi has introduced the *Mana Ooru-Mana Charithra* (Our Village-Our History) programme, a massive task of recording village histories and has requested the Commissioner of Collegiate Education, Telangana State to extend support by involving the Degree college students in writing the history of their own village and thereby making the programme successful.

The Commissioner of Collegiate Education, Telangana State strongly advocates participatory method of learning at the college level and considers the *Mana Ooru-Mana Charithra* programme helpful for both the students and teachers in learning by doing, thereby contributing to their villages by providing valuable documentation of cultural heritage for future generations.

Hence, the Principals of GDCs in Telangana State are hereby directed to introduce the topic *Mana Ooru-Mana Charithra* for Project work for the final semester students in UG programmes in Arts, Humanities, Languages, and Commerce, with the same weightage of credits allocated/assigned for the Project in the UG final semester. The Principals shall see that the lecturers guide the students in the history writing process. The Guidelines (Annexure 1) and Questionnaire (Annexure 2) enclosed herewith may be used by the students and teachers for collecting data/evidence for their project work.

(Orders of the CCE have been obtained in the Note file)

Signed by D Thiruvengala Chary
Date: 13-07-2022 11:33:33
Reason: Approved
For Commissioner of Collegiate Education.

# MESSAGE



PRINCIPAL, GDC SERILINGAMPALLY

Teaching we believe is an Art and every teacher needs to be an artist. The art can be best provided by a teacher's endeavor to satiate the curiosity in a student. In this regard with the initiative of CCE and collaboration of Telangana Sahitya Academy we have motivated our students to study and genuinely document the heritage, history and cultural perspectives of our rural areas in the form of study projects ' Mana Ooru Mana Charitra' . I am happy that our students have come out with artistic and productive studies regarding their surrounding villages. In the present context of multitudes of migration taking place to urban areas, these studies help us to learn the significance of villages which are considered as the backbone of our nation.

JAI HIND.

PRINCIPAL,

GDC SERILINGAMPALLY

# CERTIFICATE

This is to certify that the project work entitled "MANA OORU MANA CHARITRA" on Pashamailaram village, Patancheru Mandal, Sangareddy district, submitted for the project work to Commissionerate of Collegiate Education, Hyderabad, Telangana. It is a genuine record of project work done by K. Srikanth, M. Sridhar, M. Ramesh, D. Sharanamma, K. Vamshi, M. Prakash of B.A. Final Year students of academic year 2022-23 under my supervision.They have not submitted this project work in part or full elsewhere.

Date: Project Supervisor

Place: Dr. Ch. Bikshapathi
Associate Professor
Dept of Political Science

# ప్రోత్సాహక సందేశాలు

తెలంగాణ సాహిత్య అకాడమీ వారి ప్రోత్సాహంతో కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ వారు ఇచ్చినటువంటి ప్రొసీడింగ్స్ ఆధారంగా షేర్ లింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ బి ఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులమైన మేము 16 డిసెంబర్ 2022 రోజున ఉదయం కళాశాల నుండి మన ఊరు మన చరిత్ర అనే ప్రాజెక్టు అధ్యయనం చేయడం కోసం బయలుదేరాం.




ఈ కార్యక్రమంలో మా కళాశాల జ్యోతి మేడం గారు హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ మరియు వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రామాలకు వెళ్లి ప్రతిదీ అర్థం చేసుకొని గ్రామం యొక్క చరిత్రను రికార్డు చేయాలని తెలిపారు.

అదేవిధంగా డాక్టర్ సిహెచ్ వరలక్ష్మి మేడం గారు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే ఆచార వ్యవహారాలు విశ్వాసాలను అర్థం చేసుకొని శాస్త్రీయంగా వాటిని మీ ప్రాజెక్టులో వివరించాలని కోరారు

డాక్టర్ కృష్ణమోహన్ గారు అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ మాట్లాడుతూ ఇది మీకు చక్కటి అవకాశం ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని గ్రామాలలో ఉండేటువంటి స్థితి గతులను అర్థం చేసుకొని గ్రంథస్తం చేయాలని తెలిపాడు.

సిహెచ్ జానయ్య గారు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మ్యాథమెటిక్స్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ఇతరత్రా అన్ని అంశాలను కూడా పరిగణలోకి తీసుకొని మీ ప్రాజెక్టు వర్క్ ను చేయాలని మాకు సూచించారు.

డాక్టర్ బి ఎన్ సురేఖ మేడం గారు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మాట్లాడుతూ గ్రామంలో ఉండేటువంటి సామాజిక స్థితిగతులను, ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ఆర్థిక సమస్యలను అర్థం చేసుకొని, మీ ప్రాజెక్టు వర్క్ లో పొందుపరచాలని పేర్కొన్నారు.

అదేవిధంగా అర్చనా మేడంగారు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ మాట్లాడుతూ మీరు వెళుతున్నటువంటి ప్రాంతంలో పరిశ్రమలు అధికంగా ఉంటాయి, అందువల్ల ఆ పరిశ్రమలలో అక్కడ ఉండబడేటువంటి స్థానికుల ఉద్యోగ అవకాశాలు, అదేవిధంగా మంచినీటి సదుపాయాలు ఎట్లా ఉన్నాయో, అవగాహన చేసుకోవాలని సూచించారు.

మన ఊరు మన చరిత్ర ప్రాజెక్ట్ వర్క్ కోసం పాశం మైలారం గ్రామానికి వెళుతున్నటువంటి సందర్భంలో మా కళాశాలలోని ఉపాధ్యాయ బృందం మమ్ములను ప్రోత్సాహనిస్తూ మాట్లాడి పాశం మైలారం గ్రామానికి పంపారు

# మన ఊరు మన చరిత్ర

తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో రాష్ట్రంలోని 12,679 గ్రామాల సమగ్ర చరిత్రను గ్రంథస్థం చేయడంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు CCE PROC:- CCE-AC/GEN/5/2022-ACADEMIC CELL dt:13.07.2022 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్ని వివరాలతో సమగ్రమైన గ్రామ చరిత్రను రికార్డు చేయాలని ఆదేశించింది ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ శేర్లింగంపల్లి బి.ఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులమైన మేము మన ఊరు మన చరిత్ర అనే ప్రాజెక్టు వర్క్ కొరకు తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రధాన భూమికను పోషించి నిజం నిరంకుశ సర్కారుకు వ్యతిరేకంగా స్థానిక భూస్వాములను నిలదీసి బరిగేసి పోరాడినటువంటి వీరుల పేర్ల మీద మా క్లాసులో మూడు గ్రూపులుగా ఏర్పడినాము ఒక గ్రూపుకు చాకలి ఐలమ్మ అని రెండో గ్రూపుకు దొడ్డి కొమురయ్య అని మూడో గ్రూపుకు బందగి అని నామకరణం చేసి విడివిడిగా మేమందరము మూడు గ్రామాలకు వెళ్ళాము మా గ్రూపు దొడ్డి కొమురయ్యేది ఈ గ్రూపులో ఆరుగురం ఫైనల్ ఇయర్ విద్యార్థిని విద్యార్థినీలమైన మేము కే శ్రీకాంత్ ఎం శ్రీధర్ ఎం రమేష్ డి శరణమ్మ కే వంశీ ఎం ప్రకాష్ మా సారు డా. సిహెచ్. బిక్షపతి అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ గారి నాయకత్వంలో 16 డిసెంబర్ 2022 రోజున పాశం మైలారం గ్రామం సందర్శించాం.

ఈ గ్రామం పటాన్చెరు మండలంలోనీ సంగారెడ్డి జిల్లాలో ఉంది .ఈ గ్రామంలోని దాదాపు అన్ని వాడలు తిరిగి ,ప్రజలను కలిసి గ్రామ భౌగోళిక స్థితి గతులను తెలుసుకున్నాము .గ్రామపంచాయతీ మరియు ఇతర ప్రభుత్వ కార్యాలయాలు సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడి గ్రామానికి సంబంధించినటువంటి ఆర్థిక, రాజకీయ, సామాజిక ,సాంఘిక, సాంస్కృతిక మరియు ఇతర అన్ని అంశాలను తెలుసుకోవడం జరిగింది. ఇక్కడ బ్రతికె ప్రజలు ఏ విధమైనటువంటి జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు అనే విషయాలను కూడా పరిశీలించాం. ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలు ఏ విధంగా అందుబాటులో ఉన్నాయి అనే విషయాన్ని కూడా పరిశీలించాము ముఖ్యంగా ప్రభుత్వం ఇచ్చినటువంటి ఈ అవకాశం మాకు ఒక గ్రామాన్ని పూర్తిగా అన్ని రంగాలలో అధ్యయనం చేసేటువంటి ఒక అవకాశం ఏర్పడింది ఈ ప్రాంతం ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతములకు దగ్గరగా ఉన్న గ్రామం అందువల్ల ఈ గ్రామంలో పారిశ్రామిక రంగానికి సంబంధించినటువంటి పరిశ్రమల పనితీరు, ఉద్యోగాల కల్పన మరియు పరిశ్రమల నుంచి వచ్చేటువంటి పర్యవసనాలు ఏంటి అనే విషయాన్ని కూడా మేము పరిశీలన చేయడం జరిగింది

పాశం మైలారం మండల హెడ్ క్వార్టర్ అయిన పటాన్చెరుకు 10 కిలోమీటర్ల దూరంలో, మరియు జిల్లా హెడ్ క్వార్టర్ అయినా సంగారెడ్డి నుంచి 19 కిలోమీటర్లు దూరంలో ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ గ్రామ విస్తీర్ణం దాదాపు 845 హెక్టార్లు ఉంది .2011 జనాభా లెక్కల ప్రకారం పాశం మైలారంలోని మొత్తం ఇళ్ళ సంఖ్య 573, జనాభా 2338 ఇందులో పురుషుల సంఖ్య 1258 అయితే, స్త్రీల సంఖ్య 1 80 ఉంది. ఆరు సంవత్సరాల వయసు గల పిల్లల సంఖ్య 271 అందులో అబ్బాయిలు 136 ,ఆడపిల్లలు 135 ఉన్నారు. పాశం మైలారంలో షెడ్యూల్ కులాల వారి సంఖ్య 489, దీనిలో పురుషులు 247, స్త్రీలు 242 ,ఎస్టీలు 103 కాగా ,ఇందులో పురుషులు 69, మరియు స్త్రీలు 34 ఉన్నారు, గ్రామ అక్షరాస్యత మొత్తం 64.10% ఉండగా, ఇందులో పురుషుల అక్షరాస్యత 74.5 శాతంగా ఉంది, స్త్రీలది 51.75% గా ఉంది.ఈ ఊరిలో పనిచేసే వారి సంఖ్య అంటే కార్మికుల సంఖ్య 1249, ఉండగా, ఇందులో పురుషులు 824 మంది, స్త్రీ కార్మికులు 425 మంది ఉన్నారు. ఈ గ్రామంలో కులవృత్తులు

చేసేవారు 575 మంది ఉన్నట్లుగా రికార్డు చెబుతున్నాయి. అదేవిధంగా ఇతర వృత్తులు చేసేవారు 674 మంది ఉన్నారు.

పాశం మైలారం గ్రామానికి సరిహద్దులుగా ఉన్నటువంటి గ్రామాలు

1. బానూరు
2. ఇంద్రేశ్వరం
3. బాచిగూడ
4. క్యాసారం
5. నందిగామ
6. కట్టనూరు
7. పోచారం
8. ఇస్నాపూర్

మా సర్వేలో గ్రామస్తులు విచారించగా, మాదిగ కులానికి సంబంధించి 200 ఇండ్లు, రెడ్డి కులానికి సంబంధించి 30, చాకలి కులానికి సంబంధించి 15ఇండ్లు, మాల కులానికి సంబంధించి 10 ఇండ్లు, కురుమ కులానికి సంబంధించి 30 ఇండ్లు, గొల్ల కులానికి సంబంధించి 15 ఇండ్లు, ముదిరాజు కులానికి సంబంధించి 20 ,నాయి బ్రాహ్మణ కులానికి సంబంధించి 8, కమ్మరి కులానికి సంబంధించి 15, కుమ్మరి కులాన్ని సంబంధించి 20 ఇళ్లు, ఎరుకల కులానికి ఒక ఇల్లు, అదే విధంగా ఇతర కులాలకు సంబంధించి ఇండ్లు ఉన్నట్టుగా గ్రామస్తులు మాతో చెప్పారు.


గ్రామ




పంచాయతీ కార్యాలయం









పాశమైలారం లో మంచి పక్కా గ్రామపంచాయతీ భవన పాశం మైలారంలో గ్రామపంచాయతీ నిర్మాణం ఉన్నది. ఈ పంచాయతీలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నట్లు కనబడుతుంది. ఇందులో గ్రామ కార్యదర్శి గది కూడా ప్రత్యేకంగా ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామపంచాయతీలో అన్ని వివరాలను తెలియజేసేటువంటి రక రకాల పట్టికలు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా ఈ గ్రామపంచాయతీలో గతంలో ఉన్నటువంటి సర్పంచ్ ఉప సర్పంచ్లలు మరియు వార్డు మెంబర్ల యొక్క సమాచారాన్ని పొందుపరిచారు. అదే విధంగా గ్రామంలో పరిశుభ్రతను ఎలా పాటించాలో తెలియజేసేటువంటి పట్టికలన్నీ కూడా పొందుపరిచారు. మిషన్ భగీరథకు సంబంధించినటువంటి నీటి వివరాలను కూడా ఈ గ్రామపంచాయతీలో పట్టికను ఏర్పాటు చేసి బొమ్మలతో వివరించడం జరిగింది. ఇదే ప్రాంగణంలో పోస్ట్ ఆఫీస్ కు ప్రత్యేకమైన గదిని కూడా కేటాయించారు. కార్యదర్శి గదిని కూడా కేటాయించారు .పంచాయతీ ఆవరణములో పేడ సంపదతో అద్భుతాలు అనే పోస్టర్ను కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ గ్రామ పంచాయతీ సర్పంచిగా ఎరుకల పోచయ్య కొనసాగుతున్నారు ఇతను భారతీయ రాష్ట్ర సమితికి చెందిన వ్యక్తి ,ఉపసర్పంచిగా మోటే కృష్ణ యాదవ్ కొనసాగుతున్నారు, ఎంపీటీసీగా లచ్చగొని సరిత ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరితోపాటు తొమ్మిది మంది వార్డ్ మెంబర్లుగా వివిధ వార్డులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు వీరంతా గ్రామాభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహిస్తున్నామని వివరించడం జరిగింది.












గ్రామం నామానికి సంబంధించిన చరిత్ర

మేము గ్రామం యొక్క పేరును ఎలా వచ్చిందో తెలుసుకోవడం కోసం గ్రామ యువకులను మరియు వృద్ధులను ముఖ్యంగా 60 ఏళ్ల పైబడినటువంటి వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. యువతకు మాత్రము ఈ ఊరు పేరు పాశమైలారం ఎలా వచ్చిందో అంతగా తెలిసినట్లు లేదు ,కానీ వృద్ధులు చెప్పిన దాని ప్రకారం ఈ ఊరిలో ఎనుకట అంటే పూర్వకాలంలో పెద్ద కడాయిలో పాశం వండి అందరికీ పంపిణీ చేయడం వల్ల, ఈ ఊరికి పాషంమైలారం అనే పేరు వచ్చిందని వివరించారు. ముఖ్యంగా పురుషుల కన్నా వృద్ధాప్యంలో ఉన్న స్త్రీలే, మాయి సర్వేలో చురుకుగా పాల్గొని ఊరికి సంబంధించినటువంటి పేరు విషయంలో తమకున్న సమాచారాన్ని మాతో వివరించారు.

వృద్ధు లు ఊరు పేరుకు సంబంధించి వివరిస్తున్నారు







## గ్రామ సామాజిక పరిస్థితులు

ఈ గ్రామంలో అన్ని కులాలకు సంబంధించిన వారు కలిసి జీవిస్తున్నారు. అయితే భారతదేశంలో ఉన్నట్లుగానే ఈ గ్రామంలో కూడా కుల వ్యవస్థ అంతరాలు స్పష్టంగా కనబడుతున్నాయి .ఈ గ్రామంలో సామాజిక చైతన్యం ప్రస్తుతం కనబడుతున్నప్పటికీ ,మేము కింది కులాలకు సంబంధించినటువంటి వృద్ధులతో మాట్లాడినప్పుడు వారు ఇంకా ఈ గ్రామంలో కులాంతరాలు, కులాల మధ్య విభేదాలు ఉన్నాయని స్పష్టంగా మాతో పేర్కొనడం జరిగింది. ఈరోజు వరకు కూడా మేమందరం కలిసి సహ పంక్తి భోజనాలు చేయడం కూడా జరగదు అని చెప్పారు .అయితే పెళ్లిలకు గాని, శుభకార్యాలకు గాని ,ఇతరత్రా కార్యక్రమాలకు సంబంధించి గాని, పంక్తి భోజనం లేదు కానీ, బఫ్ సీష్టం ఉండడంతో ఎక్కడో ఒక మూలన ప్లేట్లు తీసుకొని తింటున్నాం అని పేర్కొన్నారు .కానీ కొద్దిమంది యువకులను మేము సామాజిక పరిస్థితులపై అడిగినప్పుడు మా ఊరిలో అంబేద్కర్ సంఘం ఉంది. అదే విధంగా శివాజీ యూత్ మరియు తేజ యూత్ కూడా ఉంది మా గ్రామంలో అంతగా కుల వివక్షత లేదు అని పేర్కొనడం జరిగింది. గ్రామంలో నాలుగు ఐదు కులాంతర వివాహాలు కూడా జరిగాయి ఆ వివాహాల పట్ల ఇప్పటికి ఎలాంటి కుల గర్షణలు కూడా లేవు అని

పేర్కొనడం జరిగింది. అయితే తెలంగాణలో గ్రామ నిర్మాణం ఎలా ఉందో అదే తరహాలో పాశం మైలారం గ్రామ నిర్మాణం కూడా అలానే కనబడుతుంది. కులాల వారిగా వాడలు ఆ వాడకు ఆ కులమే ఒక నామకరణంగా పిలుచుకునే పద్ధతి కూడా ఇప్పటికి కొనసాగుతుంది .ఏది ఏమైనా ఇంకా ఈ గ్రామంలో కుల వ్యవస్థ కొనసాగుతుందని అర్థమయింది .సమాజం లోని కులము నిర్మూలించబడి , అసమానతలు లేనటువంటి ,ఒక సామాజిక సమానత్వముగల సమసమాజం రావాల్సిన అవసరం ఉందని మేము గ్రహించాం.

సామాజిక స్థితి పై వృద్ధులతో మాట్లాడుతున్న సందర్భం







పాషాం మైలారం గ్రామ కూడలిలో అంటే చౌరస్తాలో భారతస్వతంత్ర సమరయోధుడు ,భారత జాతీయ ఉద్యమ నాయకుడు ,ఆజాద్ హిందూ ఫౌజ్ వ్యవస్థాపకుడైన సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఏర్పాటు చేశారు .ఇది గ్రామపంచాయతీ సమీపంలో ఉంది .అదేవిధంగా గ్రామపంచాయతీకి ఎదురుగా భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక రాజకీయ ఆర్థిక తత్వవేత్త

ప్రపంచ మేధావుల్లో ఒకరైన ,ఈ దేశ వైతాళికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ం కూడా ఉంది ఈ విగ్రహాలు ఏర్పాటు చేయడం అనేది ,ఈ గ్రామంలో ఉండబడేటువంటి రాజకీయ చైతన్యానికి ప్రతికగా పేర్కొనవచ్చు

సుభాష్ చంద్రబోస్ విగ్రహం మరియు అంబేద్కర్ గారి విగ్రహం








ఆర్థిక స్థితిగతులు

పాశమైలారం గ్రామంలోని యువకులందరికీ జీవనోపాధి ముఖ్యంగా ఊరు నుంచి టౌన్ వరకు ఆటోలు నడపడం, ముఖ్యమైన వృత్తిగా కనబడింది అదేవిధంగా పరిశ్రమలు అధికంగా ఉన్నాయి కనుక యువకులు కొద్దిమంది ఆ పరిశ్రమలకు నీటిని సరఫరా చేయడం కోసం వాటర్ ట్యాంకర్లు కొనుక్కొని జీవనోపాధిని కొనసాగిస్తున్నారు .విచిత్ర ఏందంటే ఈ గ్రామంలో చెప్పుకోదగిన స్థాయిలో ఎవరు కూడా ప్రభుత్వ ఉద్యోగులు లేరు, అందరూ కూడా పరిశ్రమల్లో కార్మికులుగానో ,పట్టణాల్లో కూలీలు గాను లేదా చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తున్న వారే అధికులు .గ్రామంలోని పెద్దలు చెప్పిన దాని ప్రకారం చూస్తే ఒకప్పుడు ఈ గ్రామంలో మంచి చెరువు ఉండేది ఆ చెరువు చుట్టుపక్కల వరి, మొక్కజొన్న లాంటి పంటలు వేసుకొని జీవనోపాధిని కొనసాగించేవారమని ,వ్యవసాయమే మా ప్రధాన వృత్తిగా ఉండేదని పేర్కొన్నారు కానీ పారిశ్రామికరణ పేరుతో పరిశ్రమలు ఏర్పాటు కావడం, చెరువు కలుషితం కావడం ఈ ప్రాంతం వ్యవసాయానికి దూరమై పరిశ్రమలలో కార్మికులుగా మారే పరిస్థితి ఏర్పడిందని బాధాతప్తహృదయముతో పేర్కొన్నారు.

కలుషితమైన పాశం మైలారం చెరువు



ఈ ప్రాంతంలో బీహార్, ఒరిస్సా ,ఛత్తీస్గడ్ లాంటి రాష్ట్రాల నుంచి వచ్చినటువంటి యువత పరిశ్రమలలో పని చేస్తున్నారు. అని అన్నారు అందులో భాగంగానే మాకు కనిపించిన విషయం ఏమిటంటే ఈ గ్రామంలో చుట్టుపక్కల కంపెనీలో పని చేసినటువంటి బీహార్ ,ఒరిస్సా ఛత్తీస్గడ్ రాష్ట్రాలకు చెందినటువంటి వారే ఇక్కడ సాయంత్రం ఎక్కువ సంఖ్యలో కనబడ్డారు.

మేము ఏ బజార్ కి వెళ్లి చూసినా తెలంగాణతర యువకులే ఎక్కువ కనపడ్డారు కారణం వారు ఈ పరిసర ప్రాంత కంపెనీలో శ్రామికులుగా పనిచేస్తున్నారు. ఈ ఊరిలో ఇల్లు కిరాయికి తీసుకొని బ్రతుకుతున్నారు.ఇక్కడి ఇంటి యజమానులు ఉన్నటువంటి తమ స్థలాలలో ఆర్థిక స్తోమతను బట్టి ఇండ్లను నిర్మాణం చేసి ఈ బీహార్, ఒరిస్సా, ఛత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులకు కిరాయిలకు ఇచ్చి ఆదాయాన్ని పొందుతున్నారు. కొద్దిమంది మాకేం చెప్పారంటే , మాకొచ్చేటువంటి ఆదాయం మొత్తం ఇంటి కిరాయిలే అనడం మాకు కొంత అతిశయోక్తి అయిన, అది వాస్తవం మా కళ్ళ ముందు కనబడ్డా సజీవ సాక్ష్యం. ఈ గ్రామంలో యాదవ కులానికి సంబంధించినటువంటి పెద్ద మనుషులు కొందరు ఇంకా తమ కులవృత్తి అయిన మేకలను గొర్లను పెంచుతూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు.

గ్రామీణ వాడలు, స్థానికేతర యువకులు















పాషాం మైలారంలో రెండు పెద్ద కూరగాయల దుకాణాలు ఉన్నాయి. గ్రామంలో ఉండబడేటువంటి వారందరూ ఈ కూరగాయల దుకాణం నుంచే కూరగాయలు కొనుక్కుపోయి వండుకుంటారు. అంటే ఈ ప్రాంతంలో లేదా ఈ గ్రామంలో కూరగాయలు పండించే పరిస్థితి లేదు. కారణం ఇక్కడ పారిశ్రామికరణ జరిగిన తర్వాత వ్యవసాయ భూములన్నీ పరిశ్రమలకు సంబంధించిన భూములుగా, ఆ తర్వాత కంపెనీలుగా మారయి ,కంపెనీల నుంచి వెలబడేటువంటి కలుషితమైన నీరుతో, ఇక్కడి వ్యవసాయ భూమి పూర్తిగా పంటలు పండేందుకు అనువైనదిగా లేదని గ్రామస్తులు చెప్పారు .ఈ కూరగాయల వ్యాపారులు పటాన్చెరు వెళ్లి అక్కడి నుండి కూరగాయలు తీసుకొచ్చి ఇక్కడ తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు

కూరగాయల దుకాణాలు





మురుగు కాలువల నిర్మాణం

గ్రామంలో మధ్య నుంచి ఒక పెద్ద కాలువ మురికి నీటితో ప్రవహిస్తుంది .గతంలో దీనికి పెద్దగా మనమంతు లేనట్టు కనబడింది. ప్రస్తుతం ఈ మురికి కాలువకు ఇరువైపులా సిమెంట్ కాంక్రీట్ తో గోడ నిర్మించి పైకప్పు వేసేటువంటి నాలా నిర్మాణ కార్యక్రమము కొనసాగుతోంది. దీని విషయమై గ్రామం పెద్దలతో మాట్లాడినప్పుడు సాయంత్రం అయిందంటే ఈ మురికి నీరు వాసన వస్తుంది, దోమలు కూడా ఉంటాయి ,అని పేర్కొన్నారు .ఇది మరమ్మత్తు జరిగితే ఈ కాల్వపైన పైకప్పు వస్తే ఈ వాసన ,దోమలు రావేమో అని వాళ్ళు ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. గ్రామంలో బహిరంగ మలవిసర్జన

నిషేధం అనేటువంటి ఒక బోర్డును ఏర్పాటు చేసి ఇక్కడ ప్రజలు పరిశుభ్రతను పాటించే ప్రయత్నం చేస్తున్నారు

మురికి కాలువ నిర్మాణ పనులు









గ్రామంలో రెండు పెద్ద ఓవర్ ట్యాంక్ లు ఉన్నాయి ఆ ట్యాంకుల నుండి గ్రామం మొత్తం నీటి సరుపర జరుగుతున్నట్టు కనిపించింది. మైలాన్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో త్రాగునీరు ప్లాంట్ ఉంది అదేవిధంగా అరబిందో ఫార్మా లిమిటెడ్ వారి సహకారంతో ఆర్ఓ ప్లాంట్ కూడా ఉంది వీటితో ఈ గ్రామంలోని ప్రజలకు మంచినీటిని సరఫరా చేసే వ్యవస్థ కొనసాగుతుంది వాటర్ క్యాన్లను

వాటర్ ట్యాంకులు మరియు ఆర్వో ప్లాంట్స్








విద్యా సౌకర్యాలు

గ్రామంలో ఒక ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ఉన్నట్టు తెలిసింది అదేవిధంగా గ్లాండ్ ఫార్మ లిమిటెడ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ నిర్మాణం చేసినటువంటి పెద్ద స్కూల్

భవనం కనిపించింది. బహుశా ఇక్కడ  పారిశ్రామిక వ్యక్తులు నిర్మించినటువంటి విద్య భవనాలు ఇక్కడి విద్యార్థినీ విద్యార్థులకు విద్యను బోధిస్తున్నాయి .ఈ పాఠశాల భవన నిర్మాణం ఇంకా కొంచెం నిర్మాణ కార్యక్రమం కొనసాగిస్తున్నట్లుగా కనిపించింది అరబిందో ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్ నిర్మించబడింది ఈ గ్రామంలోని యువకులు ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ చదువుల కొరకుపటాన్చెరువు మరియు హైదరాబాదు నగరానికి వెళ్తారని చెప్పారు

పాఠశాల భవనాలు






తెలంగాణ ఉద్యమం గ్రామం పాత్ర

ఈ గ్రామం నుండి తెలంగాణ ఉద్యమంలో మా వంతు పాత్రగా యువతరం ముఖ్యంగా గ్రామంలో ఉండే ప్రజలమంతా గ్రామంలో ఉండే మేమంతా ఉద్యమంలో కొనసాగమని పేర్కొన్నారు సకల జనుల సమ్మెలో మేమంతా పాల్గొని తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఆంధ్ర దోపిడీ పాలకవర్గాలకు

వ్యతిరేకంగా ఉద్యమంలో కొనసాగమని వివరించారు .తెలంగాణ ఉద్యమంలో అంబేద్కర్ సంఘం ,శివాజీ యూత్ ,తేజ యూత్ కూడా భాగస్వాములై ఉద్యమించారని యువకులు పేర్కొన్నారు



ప్రభుత్వ పథకాలు

ప్రభుత్వము ఇస్తున్నటువంటి వృద్ధాప్య పెన్షన్లు వస్తున్నాయని వృద్ధులు పేర్కొన్నారు అయితే కొద్దిమంది తమకింకా రావట్లేదని తెలిపారు. రైతుబంధు పైసలు మాత్రం కొంత ఆలస్యమైనా పడుతున్నాయని వివరించారు .అదేవిధంగా ఒంటరి మహిళ పథకం కింద వచ్చేటువంటి నెలల పెన్షన్ అందుతుందని తెలిపారు వితంతువులకు మరియు వికలాంగులకు, దివ్యాంగులకు ప్రభుత్వం కల్పించేటువంటి పెన్షన్ డబ్బులు అందుతున్నాయని తెలిపారు. కళ్యాణ లక్ష్మికి సంబంధించి వచ్చేటువంటి డబ్బులు రావడంలో కొంత ఆలస్యం అవుతుందని ప్రజలు తెలిపారు.

అంగన్వాడీ విద్యాసంస్థలు

పాశమైలారంలో రెండు అంగన్వాడి కేంద్రాలు కొనసాగుతున్నాయి ఒక అంగన్వాడి కేంద్రానికి టీచర్గా లక్ష్మి ఆయమ్మగా స్వరూప పనిచేస్తున్నారు. దాదాపు ఈ కేంద్రంలో 20 మంది విద్యార్థులు విద్యతోపాటు ప్రభుత్వం అందించేటువంటి పౌష్టికమైన ఆహారాన్ని పొందుతున్నారు. మరొక కేంద్రంలో టీచరుగా పద్మ ఆయమ్మగా లక్ష్మమ్మ విధులను కొనసాగిస్తున్నారు. ఈ కేంద్రంలో దాదాపు

22 మంది విద్యార్థులు ఉన్నట్లు గమనించాము. ఇక్కడ కూడా పౌష్టికమైనటువంటి ఆహారాన్ని అందిస్తున్నారు ఈ ఆహారాన్ని మేమందరం కూడా రుచి చూసాము చాలా బాగున్నది.

అంగన్వాడి స్కూల్








ఒక పెద్ద క్రీడా ప్రాంగణం కనబడింది. ఇది స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసినట్లుగా పోస్టరు కనిపించింది .ఈ పార్కులో అందమైన పూల మొక్కలు ఏర్పాటు చేసి పిల్లలు ఆడుకునేందుకు మంచి క్రీడాస్థల నిర్మించారు. ఇదే బహుశా పల్లె ప్రకృతి వనం అయి ఉంటుంది ఎందుకంటే ఇక్కడ పల్లె ప్రకృతి వనం అనే బోరు కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

ఫ్రీడమ్ పార్క్ మరియు హరితహారం, నర్సరీ











వైకుంఠధామం

గ్రామంలో వైకుంఠధామం నిర్మాణం ఏర్పాటు చేయబడింది .ఈ వైకుంఠధామంలో గ్రామంలోని చనిపోయిన వారి నందిని ఈ వైకుంఠధామం లో ఖననం చేయడానికి ఏర్పాట్లు

చేయబడ్డాయి .దీనిలో గతంలో నిర్మించినటువంటి గోరీల నిర్మాణం ఉంది .అదేవిధంగా ఇప్పుడు శవాలను కాల్చడానికి నిర్మాణాలు కూడా ఏర్పాటు చేయబడి ఉన్నాయి. గ్రామాల నుండి శివయాత్రగా మృతదేహాలను తీసుకురావడానికి ఒక ప్రత్యేకమైన వాహనం కూడా ఉపయోగిస్తున్నట్లు వైకుంఠధామం ముందు ఆ వాహనం మాకు కనబడింది..ముఖ్యంగా వైకుంఠధామం లో ఒక స్టేట్మెంట్ మమ్మలను ఆలోచింపజేసింది తల్లి గర్భం నుండి తానేమి తేలేడు వెళ్ళిపోయాడు వెంటేమి రాదు అనే సూక్తి

వైకుంఠధామం









గ్రామంలో పరిశ్రమలు

పాశం మైలారంలో దాదాపు చిన్న, మధ్యతరగతి, భారీ, పరిశ్రమలు 475 వరకు ఉన్నాయి అని గ్రామస్తులు తెలిపారు. వీటిలో కొన్ని ఫార్మసిటికల్ కంపెనీలు కూడా ఉన్నాయి. ఇందులో మందులను తయారు చేసి ఎగుమతి చేస్తారు. ముఖ్యంగా ఈ గ్రామంలో సువెన్, మైలాన్, అరబిందో

ఫార్మసిటికల్ కంపెనీ లాంటి కంపెనీలు కూడా ఉన్నాయి సాయంత్రం అవగానే పరిశ్రమల నుండి వెలబడిన వాయువులతో దుర్వాసన వస్తుందని గ్రామస్తులు తెలియజేశారు. ఈ వాసనను పీల్చి పీల్చి మాకు అలవాటుగా మారిందని వాపోయారు. మీకు ఈ వాసన తప్పనిసరిగా వస్తుంది అని చెప్పడం జరిగింది. నిజంగానే మేము ఆ వాసనను పీల్చిన తర్వాత అర్థమైంది వారు చెప్పేది వాస్తవమే అని తెలిసింది ఈ పరిశ్రమలన్నీ ఇక్కడ ఉత్పత్తిని కొనసాగించి, తమ సరుకులను వివిధ పట్టణాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈ పరిశ్రమంలోనే ఇక్కడి యువకులు తమ వాటర్ ట్యాంకర్లతో నీళ్లు తీసుకువచ్చే ఉపాధి అవకాశాలను పొందుతున్నారు. కొందరు తమ జీవనోపాధికై వివిధ కంపెనీలలో చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ, జీవితాన్నికొనసాగిస్తున్నారు. కంపెనీ నుంచి వచ్చేటువంటి దుర్వాసన వల్ల, వాటి నుంచి వెలబడేటువంటి కలుషిత నీటి వల్ల, అప్పుడప్పుడు మాకు అనారోగ్యాలు వస్తాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ఏమన్నా అనారోగ్యం పాలు అయితే ఇస్నాపూర్ వెళ్లి, మేము చూయించుకుంటామని చెప్పారు. .ప్రస్తుతానికైతే ఎలాంటి పెద్ద అనారోగ్య సమస్యలు లేవు కానీ తలకాయ నొప్పులు కాళ్ల నొప్పులు అప్పుడప్పుడు వస్తుంటాయని పేర్కొన్నారు.

పరిశ్రమలు











పాశం మైలారం గ్రామంలో తెలంగాణ సంస్కృతిలో భాగమైన దసరా బతుకమ్మ పండుగలు క్రమం తప్పకుండా చేసుకుంటామని ప్రజలు తెలిపారు. వీటితోపాటు సంక్రాంతి దీపావలాంటి పండుగలు కూడా చేసుకుంటామని మాకు వివరించడం జరిగింది. ఈ గ్రామంలో చాలానే గుళ్ళు ఉన్నట్లుగా వారు వివరించారు ముఖ్యంగా గ్రామంలో శివుడి గుడి దుర్గమ్మ గుడి, రేణుక ఎల్లమ్మ తల్లి గుడి, మల్లన్న గుడి, బీరప్ప గుడి, గంగాదేవి గుళ్ళు ఉన్నట్లుగా గ్రామస్తులు మాకు వివరించారు.









అన్ని విషయాలను సాధ్యమైనంత మేరకు రికార్డు చేయడం జరిగింది. ప్రజల్లో ఉండేటువంటి రకరకాల సంస్కృతులు, భిన్న ఆచారాలు, వ్యవహారాలు, ఇవన్నీ కూడా మేము అర్థం చేసుకోగలిగాం. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులను గ్రామాలకు వెళ్లి ఒక గ్రామానికి సంబంధించినటువంటి చరిత్రను అధ్యయనం చేయమని, కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ వారు ఇచ్చినటువంటి ప్రొసీడింగ్స్ ఆధారంగా మేమంతా గ్రామాలకు వెళ్లి అవకాశం దక్కింది. మా ఊరే కాకుండా వేరే ఊరిలో రాజకీయ ఆర్థిక సామాజిక, సాంఘిక ,సాంస్కృతిక ,ఉద్యోగ, ఉపాధి, అవకాశాలతో పాటు మానవ సంబంధాలు ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకోవడానికి మాకు ఇది ఒక గొప్ప అవకాశం ఏర్పడింది. గతంలో మాకు ఊరికి సంబంధించిన అవగాహన ఉన్నప్పటికీ ఈ మన ఊరు మన చరిత్ర ప్రాజెక్టు వర్క్ లో భాగంగా

గ్రామం పుట్టుక దగ్గర నుంచి అన్ని విషయాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవడానికి ఈ కార్యక్రమం మాకు దోహదపడింది గా భావిస్తున్నాం

మన ఊరు మన చరిత్ర అధ్యయనానికి మూల  ఆధారాలు

1. గ్రామ పంచాయితీలో ఉండే సమాచారం
2. గ్రామ ప్రజలు ఇచ్చిన సమాచారం
3. యువకుల సమాచారం
4. గ్రామ సర్పంచ్
5. గ్రామ కార్యదర్శి
6. ఇతర స్థానిక రాజకీయ నాయకుల సమాచారం
7. గ్రామ పుర ప్రముఖుల సమాచారం
8. మా సందర్శనలలో ఆకలింపు చేసుకున్న అవగాహన మేరకు ఈ ప్రాజెక్టును వర్క్ ను రూపొందించాము